విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
శనివారం 08 - 03 - 2025

# హంద్రీనీవా వెడల్పుతోనే సీమకు ప్రయోజనం

- ప్రజాప్రతినిధులు రాజకీయాలను పక్కన పెట్టండి
- ఒక్కసారి లైనింగ్ పనులు చేస్తే ఆ తర్వాత వెడల్పు చేయడం అసాధ్యం
- తక్కువ సమయంలో ఎక్కువ నీరు తీసుకొచ్చేలా కృషి చేయండి
- హంద్రీనీవాను 10 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయాలి
- డిస్ట్రిబ్యూటరీలు పూర్తి చేసి ఆయకట్టును స్థిరీకరించండి
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం మార్చి 7 (అనంత ప్రభ)

హంద్రీనీవాను వెడల్పు చేయడంతోనే రాయలసీమకు ప్రయోజనం చేకూరుతుందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. సీమ ప్రజాప్రతినిధులు రాజకీయాలను పక్కన పెట్టి ఈ ప్రాంత ప్రయోజనాలను కాపాడాలని కోరారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ " రాయలసీమ అంటేనే కరువుకు నిలయం. ఇక్కడ వలసలు ఎక్కువ. రైతుల ఆత్మహత్యలూ ఎక్కువే. సీమ సస్యశ్యామలం కావాలన్నా, బాగు పడాలన్నా నీరు చాలా అవసరం. దశాబ్ధాల క్రితం నుంచి రాయలసీమకు కృష్ణా జలాలు తరలిస్తేనే ఉపయోగమని అనేక పోరాటాలు జరిగాయి. ఇక్కడి భూములు సారవంతమైనవి. తుంగభద్ర నుంచి మనకు నీరు వస్తున్నా ఎగువన అనేక డ్యాంలు నిర్మించడం వల్ల ఆ నీరు కూడా తగ్గిపోతున్నాయి. ఇలాంటి తరుణంలోనే శ్రీశైలం నుంచి కృష్ణా జలాల కోసం పోరాటాలు జరిగాయి. అందరూ మాటలకు పరిమితం అయితే వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాక 40 టీఎంసీల సామర్థ్యంతో హంద్రీనీవా పనులు జరిగాయి. ఈ నేపథ్యంలోనే 2012 నుంచి జీడిపల్లికి కృష్ణా జలాలు వస్తున్నాయి. ప్రస్తుతం వస్తున్న 40 టీఎంసీల కన్నా ఎక్కువ నీళ్లు కావాలని పోరాటలు జరుగుతూనే ఉన్నాయి. హంద్రీనీవా కాలువను 3850 క్యూసెక్కుల సామర్థ్యంతో తవ్వితే 2200 క్యూసెక్కులు మాత్రమే వస్తున్నాయి. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక హంద్రీనీవా సామర్థ్యాన్ని 6300 క్యూసెక్కులకు నిర్ణయం తీసుకున్నారు. టెండర్లు కూడా జరిగాయి. 2024 ఎన్నికల్లో చంద్రబాబు సీఎం అయ్యాక 6300 క్యూసెక్కులకు గానీ, అంతకంటే ఎక్కువకు గానీ చేస్తారనుకుంటే 3850 క్యూసెక్కులకే పరిమితం చేస్తున్నారు. మరోవైపు గోదావరి జలాలను బెనకచెర్లకు తీసుకొచ్చి పోతిరెడ్డి ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని అంటున్నారు. ఈ నిర్ణయం సంతోషమే. కానీ బెనకచెర్ల నుంచి డైరెక్ట్‌గా అనంతపురం, చిత్తూరు జిల్లాలకు నీళ్లు రావు. రాయలసీమలోని అనంతపురం, చిత్తూరు జిల్లాలకు నీళ్లు తీసుకెళ్లాలంటే ఏకైక మార్గం హంద్రీనీవా మాత్రమే. ఈ హంద్రీనీవా ద్వారా 40 టీఎంసీలు కాకుండా 70 నుంచి 80 టీఎంసీలకు వరకు తీసుకురావాలంటే తప్పకుండా వెడల్పు చేయాల్సిందే..! మొదటి ఫేజ్‌లో 3850 క్యూసెక్కులకు చేస్తాం.., రెండో ఫేజ్‌లో లైనింగ్ చేస్తాం అంటే ఈ ప్రాంతానికి తీవ్ర నష్టం జరుగుతుంది. భవిష్యత్‌లో రాయలసీమ జిల్లాలకు నీరు ఎక్కువగా రావాలంటే హంద్రీనీవాను వెడల్పు చేయాలి. గతంలో తుంగభద్ర డ్యాం నుంచి మన బార్డర్‌లోకి 106 కిలోమీటర్ల మేర లైనింగ్ చేయడం వల్ల నేడు హెచ్ఎల్‌సీ వెడల్పు చేసుకునే అవకాశం లేకుండాపోయింది. హంద్రీనీవా విషయంలో అలా చేయొద్దు. ఫస్ట్ ఫేజ్‌లో 3850 క్యూసెక్కులకు కాకుండా 10 వేల క్యూసెక్కులకు చేయండి. రాజకీయాలు ఏమైనా ఉంటే మళ్లీ చూసుకుందాం. ఏ పార్టీ అధికారంలో ఉందని కాకుండా ఈ ప్రాంతం ముఖ్యమని భావించండి. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని సీమ ప్రజాప్రతినిధులంతా మూకుమ్మడిగా వెళ్లి సీఎం చంద్రబాబుతో మాట్లాడండి. లైనింగ్ పనులు చేస్తే ఏ ప్రభుత్వం వచ్చినా మళ్లీ వెడల్పు చేయలేం. దయచేసి సీమకు నష్టం చేయద్దని కోరుతున్నా. రాష్ట్రం విడిపోయిన తర్వాత కృష్ణా జలాల విషయంలో తెలంగాణ నేతలు అనేక రకాలుగా మాట్లాడుతున్నారు. అక్కడి ప్రస్తుతం సీఎం రేవంత్, ప్రతిపక్ష నాయకుడు హరీష్‌రావు తీరు మనకు అన్యాయం చేసే విధంగా ఉంది. శ్రీశైలం నుంచి ఎంత తక్కువ సమయంలో ఎంత ఎక్కువ నీరు తీసుకెళ్తే అంత ప్రయోజనం ఉంటుంది. ఈ విషయం అందరికీ తెలుసు. అందరూ ఆలోచించి లైనింగ్ కాకుండా హంద్రీనీవాను వెడల్పు చేయండి. లైనింగ్ కోసం వెచ్చిస్తున్న నిధులతోనే వెడల్పు చేయండి. ప్రస్తుతం హంద్రీనీవా నుంచి వస్తున్న నీళ్లను కూడా సరిగా వాడుకోలేకపోతున్నాం. డిస్ట్రిబ్యూటరీలు పూర్తి చేయండి. ఆయకట్టును స్థిరీకరించండి. హంద్రీనీవా వెడల్పు, లైనింగ్ విషయంలో ఈఎన్‌సీ, ఇంజనీరింగ్ అధికారులకు వాస్తవాలన్నీ తెలుసు. వాళ్లు సీఎం చంద్రబాబుకు ఎందుకు చెప్పలేకపోతున్నారు? ఒక వేళ చెప్పినా ఆయన పట్టించుకోవడం లేదా?.. ఇప్పటికైనా హంద్రీనీవాను 10 వేల క్యూసెక్కులకు వెడల్పు చేసి లైనింగ్ విషయంలో పునరాలోచన చేయాలని కోరుతున్నా" అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు

# మైనర్ బాలికపై అత్యాచారం కేసులో ఒకరికి 20 సంవత్సరాల జైలు శిక్ష... రూ 2 వేలు జరిమాన




అనంతపురం, మార్చి 7 (అనంత ప్రభ)

- బాధితురాలకు రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన గౌరవ ఫోక్సో కోర్టు జడ్జి
- దర్యాప్తు అధికారులను, స్పెషల్ పిపి, కోర్టు కానిస్టేబుళ్లను అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్

మైనర్ బాలిక పై అత్యాచారం చేసిన (ఫోక్సో) కేసులో వజ్రకరూరు మండలం వెంకటాంపల్లి పెద్ద తాండాకు చెందిన రమావత్ ధాక్యానాయక్ కు 20 సంవత్సరాలు జైలు శిక్ష, రూ. 2000/- జరిమానా విధిస్తూ గౌరవ అనంతపురం ఫోక్సో కోర్టు జడ్జి శ్రీమతి రాజ్యలక్ష్మి గారు ఈరోజు తీర్పు వెలువరించారు. బాధితురాలకు రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు.

కేసు వివరాలు :

2019 వ సంవత్సరం మే నెల 17 తేదీన ఓ మైనర్ బాలిక ను ధాక్యానాయక్ బలవంతంగా పొలంలోని చింత చెట్టు వద్దకు ఎత్తుకెళ్లాడు. అతని పంచెతో కాళ్లు చేతులు కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి అత్యాచారం చేశాడనే బాధితురాలి తల్లి ఫిర్యాది మేరకు అప్పటి వజ్రకరూర్ ఎస్ హెచ్ ఓ ఇబ్రహీం కేసు నమోదు చేశాడు. అప్పటి గుంతకల్ ఎస్డిపిఓ. ఖాసిం సాబ్ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి స్పెషల్ సెషన్ జడ్జి ఫోక్సో ట్రయిల్ కేసు కోర్టు అనంతపురం కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసును పూర్తీ స్థాయిలో అన్ని కోణాల్లో విచారించిన గౌరవ అనంతపురం జిల్లా ఫోక్సో కోర్టు జడ్జి శ్రీమతి రాజ్యలక్ష్మి నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష... రూ 2 వేలు జరిమాన విధించడంతో పాటు బాధితురాలకు రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు.

ఈ కేసును స్పెషల్ పిపి ఈశ్వరమ్మ ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు...కోర్టు మానిటరింగ్ సిస్టం సి ఐ వెంకటేష్ నాయక్, గుంతకల్ డీఎస్పీ ఎ.శ్రీనివాస్, వజ్రకరూర్ ఎస్సై నాగస్వామి

గార్ల పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్ ఏఎస్సై శ్రీనివాసులు, కోర్టు కానిస్టేబుళ్లు శ్రీనివాసులు,నాగార్జున, రజాక్ లు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరచి, నిందితునికి శిక్ష పడేందుకు తమ వంతు కృషి చేశారు. వీరందర్నీ ఎస్పీ గారు అభినందించారు

# లైనింగ్ పనుల మీద ఉన్న శ్రద్ధ రైతులపై లేదు : మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి

- కమిషన్ల కోసమే లైనింగ్ (కాంక్రీట్) పనుల మాజీ ఎమ్మెల్యే
- లైనింగ్ పనులతో రైతుల భూములను బీడు గా మారుస్తారా...!
- హంద్రీనీవా నుండి పిల్ల కాలువలు త్రవ్వి రైతులకు నీరు అందించండి
- లైనింగ్ పనుల ఆపాలని కలెక్టర్ కు వినతి,మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి
- కూడేరు ప్రాంతంలో వందల హెక్టార్లలో వ్యవసాయ బోర్లు ఎండిపోయే ప్రమాదం



కూడేరు, మార్చి 7 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గంలో జీడిపల్లి రిజర్వాయర్ నుండి హంద్రీనీవా పరివాహక ప్రాంతమైన ఎంఎం హళ్లి , పి.సిద్ధరాంపురం, ఆత్మకూరు జయపురం, చోళసముద్రం, పి. నారాయణపురం, కరుట్లపల్లి , తిమ్మాపురం గ్రామాలకు హంద్రీనీవా ద్వారా వందల హెక్టార్ల రైతుల సాగునీరుకు కల్పతరువుగా నిలిచింది. ఇటీవల కూటమి ప్రభుత్వం నూతన సంస్కరణల పేరుతో హంద్రీనీవాకు స్టేజ్-2 క్రింద లైనింగ్ పనులు (కాంక్రీట్ ప్లాస్టిక్ పనులు కు) శ్రీకారం చుట్టడంతో భూమిలోకి భూగర్భ జలాలు ఇంకొక లక్షల ఎకరాల లో పంటలు సాగు చేస్తున్నటువంటి వ్యవసాయ బోర్లు ఎండిపోయి రైతులు నిరాశ్రయులుగా మారే ప్రమాదం పొంచి ఉన్నందున శుక్రవారం రోజున మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి కలెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ నేడు కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతం హంద్రీనీవా లైనింగ్ పనుల ఆపి, హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి పిల్ల కాలవల ద్వారా రైతులకు నీటిని అందించి తర్వాత లైనింగ్ పనులు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ పనుల కమిషన్ల కోసమే దాదాపు 1000 కోట్ల టెండర్లను దక్కించుకొని హంద్రీనీవా కాలువకు కాంక్రీట్ ప్లాస్టింగ్ పనులు చేస్తే లబ్ధి పొందాలని చూస్తున్నారని లైనింగ్ పనులతో లక్షల ఎకరాలలో భూమిలోకి నీరు ఇంకక భూగర్భ జలాలను లభ్యత లేకుండా పూర్తి స్థాయిలో రైతుల పంటల పొలాలు బీడుగా మార్చేందుకు శ్రీకారం చుట్టినట్లు కనిపిస్తోందని ఉరవకొండ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి ప్రశ్నించారు. అదేవిధంగా హంద్రీనీవా లైనింగ్ పనులపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని లైనింగ్ పనులకు సిద్ధమైన ప్రభుత్వం తీరును ఎండ కడతామని హంద్రీనీవా లైనింగ్ పనుల పై జిల్లా రైతాంగం ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రభుత్వానికి కనిపించదాని కూటమి ప్రభుత్వ వైఖరి పై మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో అతి తక్కువ వర్షపాతం కురిసే జిల్లా అనంతపురం జిల్లాలో కూడేరు , ఆత్మకూరు రెండు మండలాలు ఉన్నాయని అందుకనే డాక్టర్ వైయస్సార్ జలయజ్ఞం తో డాక్టర్ వైఎస్ఆర్ మానస పుత్రిక అయిన హంద్రీనీవా కాలువ జిల్లాకు తాగునీరు సాగునీరుకి కలుపుతరవుగా ఉన్నదని ముఖ్యమంత్రి తన సొంత జిల్లాకు నీళ్లు తీసుకుపోవాలని ప్రయత్నిస్తున్నారని అందులో భాగంగా హంద్రీనీవా లైనింగ్ పనులతో అనంతపురం జిల్లాలోనే రైతాంగాన్ని విస్మరించి లైనింగ్ కాంక్రీట్ పనులు చేయడానికి సంకల్పించారని దాదాపు 192 కోట్ల రూపాయలు అధిక ధరలు తో ఐదు ప్యాకేజీల్లో టెండర్లు వేసి ఆమోదింప చేసుకోవడం దుర్మార్గం హంద్రీనీవా రెండో దశ లైనింగ్ పనులను 743 కోట్ల 85 85 లక్షల టెండర్లైతే 936 కోట్ల 70 లక్షల రూపాయలు అధిక కోడుకు చేయించి ఆరు నెలల్లో పూర్తి చేయాలని ఆర్ వి ఆర్ బి ఎస్ ఆర్ ప్రాజెక్టులకు అప్పజెప్పడంతో కమిషన్ల కోసం లైనింగ్ పనులతో తేటతెల్లమైందని అందుకని హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు ఆపి, కాలువను వెడల్పు చేసి పిల్లకాలు ద్వారా రైతాంగానికి నేరణ అందించాలని లేనిపక్షంలో రాజకీయాలకు అతీతంగా పెద్ద ఎత్తున రైతులు మరియు కమ్యూనిస్టు పార్టీ సంబంధించిన రైతులు అందరిని స్వచ్ఛందంగా రైతులను కలుపుకొని లైనింగ్ కొన్న అడ్డుకుంటామని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి వీరన్న,మండల ఎంపీపీ నారాయణరెడ్డి, మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, కమ్మూరు సర్పంచ్ చిన్న రంగారెడ్డి, జల్లిపల్లి సిద్ధారెడ్డి, మంజునాథ్ రెడ్డి, ఎం ఎం హళ్లి ఆదెప్ప, ఎర్రిస్వామి రైతులు తదితరులు కలెక్టర్ ను కలిశారు

# విశ్వవిద్యాలయాల్లో కామన్ పీజీ ఎంట్రెన్స్ పరీక్షలు రద్దు చేయాలి.

ఉరవకొండ, మార్చి 7 (అనంత ప్రభ)

విశ్వవిద్యాలయాల్లో ప్రవేశ పరీక్షలు రద్దు పరచాలని జి వి ఎస్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే.పురుషోత్తం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పీజీ చదువుతున్న విద్యార్థులకు కామన్ పీజీ ఎంట్రెన్స్ ప్రవేశ పరీక్షను రద్దు చేసి ఏ యూనివర్సిటీకి సంబంధించిన ప్రవేశ పరీక్ష ఆ యూనివర్సిటీ నిర్వహించే విధంగా చూడాలని పేర్కొన్నారు.

గత ప్రభుత్వంలో పీజీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ తీసుకోవడం వల్ల విశ్వవిద్యాలయాల్లో కిటకిటలాడుతున్న విద్యార్థుల నుండి నేడు విద్యార్థులు లేక డిపార్ట్మెంట్లు మూసివేసే ప్రసిద్ధికి తీసుకువచ్చింది అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న సందర్భంలో యువగలం పాదయాత్ర చేస్తున్న సందర్భంలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ఇచ్చిన మాట మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ రద్దు చేస్తాం జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్ష నిర్వహించడం వల్ల విద్యార్థులు తమకు ఇష్టం వచ్చిన విశ్వవిద్యాలయాలలో చేరలేక ఇక్కడ ఉన్న విద్యార్థులు వేరే జిల్లాలో సీటు వస్తే అక్కడకు పోలేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా జీవో నెంబర్ 77 తీసుకురావడం వల్ల కేవలం ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే ఫీజు రియంబర్స్మెంట్ పథకం వర్తింపజేస్తుందని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు ఫీజు రీమార్స్మెంట్ పథకం వర్తింపదని గత ప్రభుత్వం తీసుకువస్తే మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే జీవో నెంబర్ 77 హామీని రద్దు చేస్తామని ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీను అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడిచిన ఇంతవ-రకు అమలు చేయలేదని మండిపడ్డారు. డిగ్రీ ఆన్లైన్ విద్యా విధానాన్ని రద్దుచేసి ఆఫ్లైన్లో ప్రవేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఆన్లైన్ ప్రదేశాల వల్ల



విద్యార్థులు తమకు ఇష్టం వచ్చిన కళాశాలలో చేరలేక ఉన్నత విద్యాశాఖ వారు కేటాయించిన కళాశాలలో చేరాలని తెలియజేయడంతో విద్యార్థులకు ఇష్టం లేక కళాశాలకు వెళ్లలేక మానివేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ కళాశాలలు విశ్వవిద్యాలయాలు విద్యార్థులు లేక భవిష్యత్తులో మూసివేసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారంగ సమస్యలను గుర్తించి పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలన్నారు, పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ రద్దు చేయాలని పేర్కొన్నారు. డిగ్రీ ఆన్లైన్ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జి వి ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలిపారు

# కేంద్ర ప్రభుత్వ జన ఔషధ దివాస్ కార్యక్రమం

అనంతపురం మార్చి 7 (అనంత ప్రభ

అనంతపురం రెండవరోడ్డుఅనంతపురం పట్టణంలోని సెకండ్ రోడ్డు నందు ప్రధానమంత్రి జన ఔషధ దివాస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబిక లక్ష్మీనారాయణ .

అనంతపురం ఎంపీ గారు మాట్లాడుతూ ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రం ద్వారా దేశంలోనూ, రాష్ట్రాల్లో ఉ ఒడేటువంటి పేదలకు మరియు ప్రజలందరికీ తక్కువ ధరలో మందులు అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందని, ప్రజల్లో నిత్యం అవసరమైనటువంటి మంచి బ్రాండెడ్ కంపెనీ తయారుచేసి ప్రజలకు ప్రధానమంత్రి జన ఔషద కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని, వీటిని మరింత విస్తృతం చేయాలని ఎంపీ గారు తెలియజేశారు. ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రం మందుల షాప్ లో ఉన్న తక్కువ ధరకు మంచి బ్రాండ్ మందులను అందజేస్తారని, సాధారణంగా బీపీ, షుగర్ ఉన్నవారికి ఇతర షాపుల్లో నాలుగైదు వేల రూ-పాయలు అయ్యే మందులు, ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రంలో 500 రూపాయలతో సరిపోతుందని అనేకమంది ఈ సమావేశంలో ఎంపీ గారికి తెలియజేశారు. ఈ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కొంతమంది తెలియజేశారు. ముఖ్యమంత్రి గారు వైద్యం మరియు విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఎంపీ గారి సందర్భంగా తెలియజేశారు. తర్వాత జన ఔషధ దివాస్ రోజు సందర్భంగా ఎంపీ గారి చేతుల మీదుగా కేక్ ని కట్ చేయడం జరిగినది.




ఈ కార్యక్రమంలో జిల్లా.డి. యమ్. ఎచ్. ఓ.శ్రీమతి దేవి గారు, రమేష్ రెడ్డి గారు, మరియు వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

అనంతపురం మార్చి 7 (అనంత ప్రభ)

స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ "వినాస్త్రీయ జననం నాస్తి, వినాస్త్రీయ గమనం నాస్తి, వినాస్త్రీయ సృష్టి నాస్తి" స్త్రీ లేనిదే జననం లేదు, గమనం లేదు, మొతానికి సృష్టే లేదు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారని, లింగ వివక్షత లేని సమాజానికి దేశం ఎదిగినపుడు అసలైన అభివృద్ధి సాదిస్తుందని తెలియజేసశారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ



శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ రామచంద్రా రెడ్డి గారు, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ వెంకట సుబ్బయ్య గారు, కార్యాలయ పరిపాలనాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# దళిత భూములను దురాక్రమణ చేసిన వారిపైన చర్యలు తీసుకోవాలి

అనంతపురం మార్చి 7 (అనంత ప్రభ

అనంతపురం. (అనంత ప్రభ )ఆక్రమణకు రాప్తాడు నియోజకవర్గం లో ఒక నీరుపేద దళితులకుటుంబ భూమిని పరిశీలిస్తున్న.. ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న మరియు ఎంఎస్ఎఫ్ నగేష్

రాప్తాడు మండలం హంపాపురం గ్రామంలో సర్వే నంబర్ 381/4 విస్తరణము ఐదు ఐదెకరముల భూమిని ఈశ్వరయ్య లెక్చరర్ మౌననగిరి టెంపుల్ వ్యవస్థాపకులు దళితుల భూమిని డ్రిప్పు పైపులు ఇస్తానని సర్వే నెంబర్ తెలుసుకొని ఆయన అనుచరుల పేరు మీద ఆన్లైన్ ఎక్కించుకున్నాడు. డివిఎంసి మెంబర్ నెరమెట్ల ఎల్లన్న దృష్టికి రాగా నగేష్. యమ్. ఎస్. యఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారితో పాటు ఆక్రమణకు గురైన భూములను హంపాపురం గ్రామంలో పరిశీలించడం



జరిగింది.బాధితులకు న్యాయం చేయాలని వాపోయారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అక్రమంగా ఆన్లైన్ నందు పేర్లు నమోదు చేసుకున్న వారిని వెబ్లాండు నుంచి తొలగించాలని తాసిల్దార కోరడం జరిగింది. బాధితులు ప్రసాద్ నారాయణస్వామి.తదితరులు పాల్గొన్నారు.

AP 4PG 08 03 2025 SATURDAY qxp_Layout 1 08-03-2025 05:53 AM Page 2



## జర్నలిస్ట్ కి రాయల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం




యాడికి మండల పరిధిలోని చందన గ్రామానికి చెందిన సాక్షి పత్రిక జర్నలిస్ట్ శ్రీనివాసులు గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న రాయల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి శ్రీనివాసులు వైద్య ఖర్చులకోసం తోటి పాత్రికేయులకు పదివేల రూపాయల చెక్ ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రధాన ఉపాధ్యాయుడు బాలయ్య శ్రేష్టి , ఉపాధ్యాయులు విశ్వనాథ్, నవీన్, చంద్రశేఖర్, రవికుమార్ పాత్రికేయులు సారెడ్డి రామచంద్రారెడ్డి, మహమ్మద్ ఫరూక్ , మూలింటి శివప్రసాద్, పాల్గొన్నారు.

## స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



యాడికి, మార్చి 7 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యాడికి మండల ఈవోపి ఆర్డీ శశికళ మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాలలో అగ్రగామిగా రాణిస్తున్నారని తెలిపారు. భేటీ బచావో –బేటీ పడావో పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను వివరిస్తూ, బాలికలు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమె తెలిపారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈవోపిఆర్డీ శశికళను స్టార్ ప్యారడైజ్ ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ మేనేజ్ మెంట్ నాగేంద్ర, రంగ, ఇలాహి, ఉపాధ్యాయినిలు తహరున్, జ్ఞానేశ్వరీ సుమాంజలి, కృష్ణవేణి, అమరావతి, కుమారి, రూప, ఉమాదేవి, అరుణ, అమృత, సుజిత్ బేగం తదితరులు పాల్గొన్నారు

## సాక్షి విలేఖరిని పరామర్శించిన మండల కన్వీనర్ సంజీవ రాయుడు



యాడికి, మార్చి 7 (అనంత ప్రభ)
యాడికి మండల సాక్షి పత్రికావిలేఖరిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు గౌడ్ గత రెండు రోజుల క్రితం ద్విచక్ర వాహనంలో ప్రమాదానికి గురి కావడం జరిగింది, యాడికి వైసిపి మండల కన్వీనర్ సంజీవ రాయుడు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న శ్రీనివాసులును ఆస్పత్రికి పోయి అతని ఆరోగ్యం గురించి పరామర్శించి ఐదు వేల రూపాయలు నగదును అందించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు, మీకు వైసీపీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు

## యాడికి లో కబడ్డీ పోటీలు ప్రారంభం



యాడికి, మార్చి 7 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు జెసి ఫ్యామిలీ , ఆలయ కమిటీ మరియు భక్తుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను యాడికి సీఐ ఈరన్న, టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, బీసీ సెల్ మండల కన్వీనర్ తిరంపురం నీలకంఠ, టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ పోటీలను ప్రారంభించారు. ఈ కబడ్డీ పోటీలకు 25 జట్లు పాల్గొనడం జరిగింది. యాడికి, నిట్టూరు, పచ్చారుమేకలపల్లి, తాడిపత్రి, ధర్మవరం,ప్యాపిలి, అనంతపురం, ప్రకాశం, బెంగళూరు జట్ల మధ్య పోటీలు పోటా పోటీగా జరిగాయి. ఈ కబడ్డీ పోటీలకు బహు–మతుల ప్రదాతలు తిరంపురం నీలకంఠ, ఉక్కిసల వెంకటరమణ, విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్, గన్నె రమేష్, గాండ్ల కుబేర మరియు సన్స్, వంకం నాగమయ్య, నీలూరు చంద్రశేఖర్ (లక్ష్మీ ప్రసన్న జ్యువెలర్స్) కడ్డీల నాగేంద్ర, కడ్డీల ముత్యాలు, రాజశేఖర్ నాయుడు, గుండా నారాయణస్వామి, రామచంద్ర, జనసేన సునీల్ లియో రఘు, తిరు, శివ, హరీష్,రవి పాల్గొన్నారు

## శ్రీవాణి డిగ్రీ కళాశాలలో సమాచార హక్కు చట్టం గురించి అవగాహనా కార్యక్రమం



తాడిపత్రి, మార్చి 7 (అనంత ప్రభ)
07:03:2025, శ్రీవాణి డిగ్రీ కళాశాలలో సమాచార హక్కు పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో అనంతపూర్ జిల్లా అధ్యక్షుడు హొన్నూరప్ప గారి ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం గురించి తెలియజేయడం జరిగినది, అలాగే ఈ కార్యక్రమంలో అనంతపూర్ జిల్లా జాయింట్ సెక్రెటరీ భాను ప్రకాష్, శ్రీవాణి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ వనజమ్మ గారు, కళాశాల యాజమాన్యం మరియు విద్యార్థులు పాల్గొన్నారు, కార్యక్రమం అనంతరం విద్యార్థులకు ఆర్టిఐ పుస్తకాలు మరియు రాజ్యాంగ పీఠిక పుస్తకాలను అందజేయడం జరిగింది,

## బూదగవి గ్రామస్తుల దాహం తీర్చిన పయ్యావుల

- యుద్ధప్రాతి పదికన మంచినీటి బోరు ఏర్పాటు
- శీనయ్యకు రుణపడి ఉన్నాం, కృతజ్ఞతలు



ఉరవకొండ, మార్చి 7 (అనంత ప్రభ)
ఎవ్వరైనా మంచిని స్వాగతిస్తారు. ఆ గ్రామంలో నీటి ఎద్దడి నెలకొంది. ప్రజలు గొంతులు ఎండి పోతున్నాయి. దామో రామచంద్ర అంటూ గ్రామస్తులు అలమటిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామస్తులు పయ్యావుల సోదరుడు శ్రీనివాసులు దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించి వరాల జల్లు కురిపించారు. ఈ క్రమంలో మంచి నీటి బోరు ఏర్పాటు చేసి దాహం తీర్చాడు. అపర భగీరథుడంటూ అతన్ని ప్రశంసల జల్లుతో ముంచెత్తారు. మండల పరిధిలోని బూదగవిలో నీటి ఎద్దడి నెలకొంది. గ్రామ ప్రజల దాహార్తి తీర్చాలంటూ స్థానికులు నాయకులు, జిల్లా టిడిపి సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన యుద్ధప్రాతిపదికన బోరు ఏర్పాటు చేయించారు. మంచి నీరు పడింది. గ్రామీణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. గ్రామ ప్రజల దాహాన్ని తీర్చిన పయ్యావుల శ్రీనివాసులకు సర్వదా రుణపడి ఉన్నామంటూ, అలాగే ఓ ప్రకటనలో కృతజ్ఞతలు చిరంజీవి తెలిపారు.

## అడ్డ పల్లకిలో పీఠాధిపతి



ఉరవకొండ, మార్చి 7 (అనంత ప్రభ)
శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా నాల్గవ రోజు శుక్రవారం జగద్గురు ఎనిమిదవ పీఠాధిపతి చెన్న బసవ రాజేంద్ర స్వామి అడ్డపల్లకిలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.
శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకల నేపథ్యంలో జగద్గురు
బూదగవి సిద్దేశ్వర మఠంలో స్వామివారికి సుప్రభాత పూజలు చేసి అనంతరం అడ్డపల్లకిలో బూదగవి నుంచి ఉరవకొండ, వెలిగొండ రాస్తాలోని విడది మంటపం చేరుకున్నారు.
విడది మంటపం నుంచి జగద్గురును పాఠశాల విద్యార్థులు సాంప్రదాయ పద్ధతులతో స్వాగతించారు. అడ్డపల్లకిలో పురవీధుల గుండా ఊరేగారు.
అడుగడుగునా భక్తుల నీరాజనాలు విద్యార్థుల స్వాగతాలతో భాజాభజంత్రీల నడుమ కన్నుల పండుగలా అడ్డపల్లకి ఉత్సవం సాగింది.
గవి మటంలోని గవి సిద్దేశ్వర దేవస్థానంలో యథావిధిగా పూజలు,పంచామృతాభిషేకాలు జరిగాయి.
ఐరావతంపై శ్రీ చంద్రమౌళీశ్వరుడు :
సాయంత్రం శ్రీ చంద్రమౌళీశ్వరుడు ఐరావతం పై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు.
ఉత్సవమూర్తులను రథంపై అందంగా అలంకరించి ప్రతిష్టించారు. ప్రతిష్టాపనా పూజలు జరిపించి రథాన్ని' ఓం నమశివాయ, హర హర మహాదేవ అంటూ స్మరిస్తూ రథాన్ని భక్తులు లాగారు.గవి మఠం నుంచి స్థానిక ఎదురు బసవేశ్వర దేవస్థానం వరకు భక్తులు లాగారు.ఈ కార్యక్రమంలో జగద్గురువు చెన్న బసవ రాజేంద్ర స్వామి, ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి, మఠ సహాయకులు రాజన్న గౌడ్, దేవదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ కే రాణి, సీనియర్ సిబ్బంది గుగ్గిళ్ళ గోపి, ఏళ్ల నారాయణస్వామి, కరి బసి, కాసుల వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించిన జెసి ప్రభాకర్ రెడ్డి





యాడికి, మార్చి 7 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను తాడపత్రి మున్సిపల్ చైర్మన్ శ్రీ జెసి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం పర్యవేక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులను కలసి బ్రహ్మోత్సవాల వివరాలను అడిగి తెలుసుకుని వారికి పలు సూచనలు చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యాడికి సీఐ ఎం ఈరన్న తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, విశ్వనాధ్, గుండా నారాయణస్వామి, తిరంపురం నీలకంఠ, వెలిగండ్ల ఆదినారాయణ, కోడూరు నీలకంఠారెడ్డి, తాండ్ర విక్రం తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సర్వే నంబర్ 535 లో భూములు సాగు చేసుకుంటున్న పేద రైతులు ఆదుకోండి



కూడేరు, మార్చి 7 (అనంత ప్రభ)
కూడేరు గ్రామ పొలం సర్వే నెబర్ 535 లో ఎన్నో ఏళ్లుగా పేద రైతుల సాగు చేసుకుంటున్నామని రైతులు కురుగుంట లక్ష్మీదేవి,గానుగ చిన్నపెద్దన్న,కురుబ అలివేళమ్మలు దాదాపు 50 సంవత్సరంలు నుండి 535 సర్వేనెంబర్ భూమిలో సాగు చేసుకునేవారాని వీరి తాతగారు వీరి తదనంతరం తండ్రి మరల వారి పిల్లలమైన మేం సాగు చేసుకుంటూ బోర్ల వేసుకొని ఆపొలంలో మామిడి, వేరుశనగ,కర్బుజ,టమోటా తదితర పంటలు సాగుచేసు కుంటున్నారు, ఆభూమి నందు ప్రభుత్వం తరఫున ఆహుడా వారు వెంచర్ వేయాలంటూ అభూమిని ఖాళీ చేసి వెళ్లాలంటూ పేదరైతలైన మమ్ములను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని శుక్రవారం ఇంచార్జ్ మండల తాసిల్దార్ మహబూబ్ బాషా కు వినత పత్రం సమర్పించారు, వారు తాసిల్దార్ తో మాట్లాడుతూ మాకు మాభూమిని ఆహుడా వారికి ఇచ్చినట్లయితే నిరుపేద రైతులమైన మేము మాకు ఆహుడా వెంచర్ నందు మా భూమిలోనే మాకుటుంబ సభ్యులకు ప్లాట్లు ఇవ్వాలని కోరారు,అదే విధంగా మాకు వేరే చోట అయిన సాగుభూమి ఏర్పాటు చేయాలని మా నిరుపేద కుటుంబలుకు న్యాయం చేసి ఆదుకోవాలని జిల్లా మండల అధికారులను కోరుతున్నట్లు వారు తెలియజేశారు,ఈకార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు పుట్టానరేష్,వెంకటేష్,బట్టి సంగప్ప, పూజారిసుబ్బరాయుడు, నాగశేకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాలు నిర్వహించిన డాక్టర్ కృష్ణ సౌమ్య రెడ్డి



కూడేరు, మార్చి 7 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలో గ్రామ సచివాలయం–2 నందు శుక్రవారం రోజున పీహెచ్సీ డాక్టర్ కృష్ణ సౌమ్య రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమ షెడ్యూల్ నిర్వహించారు. అందులో భాగంగా మెడికల్ సిబ్బంది యం యల్ హెచ్ పి కరిష్మా, ఏఎన్ఎం సుశీల, ఆశలు వన్నూరమ్మ,సుమలత, మాధవి హాజరయ్యారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ఈ కార్యక్రమానికి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీ నారాయణస్వామి, మరియు డాక్టర్ సురేంద్ర , హాజరై ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ క్యాంపు ను సందర్శించారు. దీర్ఘకాల వ్యాధులు డ్యైబెటీస్, హైపరటెన్షన్, క్యాన్సర్, అనుమానాస్పద కేసులను గురించి అరా తీశారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు

## నూతన గృహాలను ప్రారంభించిన స్పెయిన్ దేశస్తులు



శింగనమల, మార్చి 7 (అనంత ప్రభ)
మండల పరిధిలోని లోలూరు గ్రామంలో ఆర్ డి టి సహకారంతో నూతనంగా నిర్మించిన20 గృహాలను శుక్రవారం స్పెయిన్,దేశ–స్తులు ప్రారంభించినట్లు రీజనల్ డైరెక్టర్ లక్ష్మణరావు తెలిపారు వారు మాట్లాడుతూ కుటుంబంలో భార్యాభర్త సమానం మహిళలను గౌరవించాలి ఇద్దరు కలిసిమెలిసి ఉన్నప్పుడు కుటుంబ అభివృద్ధి అవుతుంది పిల్లలను బాగా చదివించాలని వారు తెలియజేశారు, అన్ని మౌలిక వసతులతో కూడిన గృహాలు నిర్మించారని లబ్ధిదారులు బాగా నిర్మించుకోవడం జరిగిందని ఆర్డిటి సమస్తపేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని ఎటి ఎల్ సుధాకర్ తెలిపారు వారు మాట్లాడుతూ కుటుంబం ఆర్థికంగా ఉండాలంటే పొదుపు చాలా అవసరమని నేటి పొదుపు రేపటి అవసరాలకు అవసరమని వారు తెలిపారుఈ కార్యక్రమంలో సప్పనర్స్ ఏరియా టీమ్ లీడర్ సుధాకర్, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ అమర్నాథ్,రెడ్డి,వన్నూరు స్వామి, కృష్ణారెడ్డి, రీజినల్ ఇంజనీరు జ్యోతి, స్వర్ణలత ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇద్దరు సీనియర్ అసిస్టెంట్ లకు పదోన్నతులు



అనంతపురం మార్చి 7 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా పరిషత్ స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరం నందు, జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యం క్రింద పనిచేస్తున్న ఇద్దరు సీనియర్ అసిస్టెంట్ లకు పరిపాలనాధికారులుగా పదోన్నతులు కల్పిస్తూ, శ్రీ కె.రాజేంద్ర ప్రసాద్ – యం.పి.పి అగలి మరియు శ్రీ కె.చంద్ర శేఖర్ – యం.పి.పి ఎన్.పి.కుంట కి నియమిస్తూ పదోన్నతుల ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ పదోన్నతి పొందిన ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంది, మంచి సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ రామచంద్రా రెడ్డి గారు, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ వెంకట సుబ్బయ్య గారు , ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ




అనంతపురం మార్చి 7 (అనంత ప్రభ)
అనంతపురం పార్లమెంట్ పరిధిలోని ఉరవకొండ నియోజకవర్గంలో వజ్రకరూర్ మండలం గడేహొతూరు గ్రామం లో సూర్య ప్రతాప్ మరియు మధుర మీనాక్షి వివాహ వేడుక, వజ్రకరూర్ మండలం చాబాల గ్రామం లో భరత్ మరియు శృతి వివాహ మహోత్సవం, ఉరవకొండ పట్టణం తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపం లో సామ్రాట్ మరియు గీత వివాహ వేడుకల్లో అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో ఉరవకొండ మాజీ ఎంపిపి శ్రీమతి సుంక రత్నమ్మ , విడపనకల్లు మాజీ ఎంపిపి శ్రీ ప్రతాప్ నాయుడు పాల్గొన్నారు. నూతన జంటలు కలకాలం సుఖసంతోషాలతో నిండు నూరేళ్ల వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, వారికి శుభాశీస్సులు అందించారు.

## గుంతకల్ అసెంబ్లీ నియోజకవర్గం సమాచార హక్కు నూతన అధ్యక్షుడు గా మనోజ్ కుమార్



అనంతపురం మార్చి 7 (అనంత ప్రభ)
సమాచార హక్కు పరిరక్షణ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షుడు హొన్నూరప్ప ఆదేశాలు మేరకు, 06:03:2025 ఉదయం 11:00 గంటలకి గుంతకల్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షుడిగా ఎన్ మనోజ్ కుమార్ ని, ఉపాధ్యక్షుడిగా కె నవీన్ కుమార్ ని నియమించడం జరిగింది, కమిటీ సభ్యులుగా రాజశేఖర్, రాము, ప్రవీణ్ కుమార్, నారాయణస్వామి, చంద్రశేఖర్ గౌడ్, సురేష్ కమిటీ సభ్యులుగా నియమించడం జరిగినది

## ఉపాధి పనులు పరిశీలన



శింగనమల, మార్చి 7 (అనంత ప్రభ)
మండల పరిధిలోని పెరవలి గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను ద్వామా పీడీ సలీమ్ బాషా శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఇందులో భాగంగా కూలీలు చేస్తున్న ఫారం పాండ్ పనులను పరిశీలించి కూలీలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు ఉదయాన్నే పనులకు వచ్చి నిర్ధేశించిన పనిని పూర్తి చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఫారం పాండ్ల పనులే చేయాలన్నారు. ఎందుకంటే ఇప్పుడు ఫారం పాండ్ల పనులు చేయడం వల్ల వర్షాలు కురిసినప్పుడు నీరు నిల్వ ఉండటంతో పాటు భూమీలోకి నీరు ఇంకే అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగా అక్కడే ఉన్న రైతుకు ఫారం పాండ్ వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఓ శ్రీదేవి, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.







# నిమ్మరసం రోజూ తాగితే.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?



పసుపు పచ్చని రంగులో నిగనిగలాడే నిమ్మ ప్రకృతి మనకు ప్రసాదించిన ఓ అద్భుతమైన వరం. ఈ పుల్లటి, గుండ్రని పండులో ప్రోటీన్, కొవ్వు, విటమిన్ సి, కాల్షియం, ఫోలేట్, పొటాషియం వంటి పోషకాల పవర్‌హౌస్. పోషకాలతో నిండి ఉన్న నిమ్మ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి, గుండె జబ్బుల ముప్పును తగ్గిస్తాయి, మూత్రపిండాల్లో రాళ్లను నివారిస్తాయి. శరీర కణజాలం పెరుగుదల, అభివృద్ధి, మరమ్మత్తుకు విటమిన్ సీ కీలక పాత్ర పోషిస్తుంది. వేసవిలో నిమ్మరసం.. బెస్ట్ రిఫ్రెష్ డ్రింక్ అని చెప్పొచ్చు. నిమ్మరసం రోజూ తీసుకుంటే.. మన ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

గొంతు నొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది..

గొంతు నొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది..

నిమ్మరసంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది గొంతును శుభ్రపరుస్తుంది, మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మీరు గొంతు నొప్పితో బాధపడుతుంటే.. ఒక గ్లాస్ గోరువెచ్చని నీళ్లలో అరస్పూన్ తేనె, స్పూన్ నిమ్మరసం కలిపి తాగితే మీకు త్వరగా ఉపశమనం లభిస్తుంది.

కిడ్నీలో రాళ్లను దూరంగా ఉంచుతుంది..

నిమ్మరసం మూత్రంలో సిట్రేట్ స్థాయిలను పెంచి.. మూత్రపిండాల్లో రాళ్లను నివారిస్తుంది. సిట్రేట్ కాల్షియంకు అతుక్కుంటుంది, ఇది మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా సహాయపడుతుంది.

జీర్ణక్రియకు మేలు చేస్తుంది..

నిమ్మరసం, నిమ్మ తొక్కలో పెక్టిన్ అనే కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది లివర్‌లో జీర్ణ ఎంజైమ్‌ల ఏర్పాటుకు ప్రోత్సహిస్తుంది. ఇది మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు ఉన్నవారు నిమ్మరసం తీసుకుంటే చాలా మంచిది. నిమ్మరసం మీ శరీరం నుంచి వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. (%ఱఝస్త్రవ

%బ్లడ్ షుగర్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది..

నిమ్మరసంలో ఫైబర్ మెండుగా ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్‌ని అదుపులో ఉంచుతుంది.. తద్వారా చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. నిమ్మరసం తీసుకుంటే డయాబెటిస్ వచ్చే ముప్పు తగ్గుతుంది. షుగర్ పేషెంట్స్ రోజూ నిమ్మరసం తాగితే.. రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి.

బరువు తగ్గుతారు..

నిమ్మకాయలో పెక్టిన్ ఉంటుంది. నిమ్మరసం మీకు కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. నిమ్మరసంలో ఫైబర్ మెండుగా ఉంటుంది.. దీనిలో ఉండే లో డెన్సిటీ ఫైబర్ శరీరంలో పేరుకున్న కొవ్వును కరిగించడానికి, బరువు తగ్గించడానికి సహాయపడుతుంది.

యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి..
ఇమ్యూనిటీ బూస్ట్ అవుతుంది..

నిమ్మకాయల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది మన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. విటమిన్ సి మన శరీరంలో తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది. ఇది ఇన్ఫెక్షన్లు, అంటువ్యాధుల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. విటమిన్ సి వాపును తగ్గిస్తుంది, కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించి.. గాయాలు వేగాంగా మానేలా తోడ్పడుతుంది. నిమ్మరసం యాంటీ ఆక్సిడెంట్ల అద్భుతమైన మూలం. ఇది ఫ్రీ రాడికల్స్ దెబ్బతినకుండా.. మీ కణాలను రక్షించి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది



# కొబ్బరి నూనెలో ఇది కలిపి రాస్తే చుండ్రు తగ్గి జుట్టు బాగా పెరుగుతుంది..

జుట్టు అందంగా, షైనీగా ఉంటే ఆ అందం అంత ఇంత కాదు. చూడ్డానికి అందమైన జుట్టు కావాలని అందరికీ ఉంటుంది. కానీ, అనేక కారణాలతో చాలా మంది జుట్టు సమస్యలతో బాధపడుతుంటారు. అందులో జుట్టు రాలడం, చిట్లిపోవడం, చుండ్రు సమస్యలు ఉంటాయి. అయితే, ఇందులో చుండ్రు సమస్య దూరమవ్వాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

కర్పూరం..
కర్పూరాన్ని చాలా మంది తమ ఇళ్ళలో వాడుతుంటారు. దీని వల్ల జుట్టుకి కూడా మేలు జరుగుతుంది. కర్పూరాన్ని కొబ్బరినూనెలో కలిపి రాయడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో చూద్దాం.

చుండ్రు..
కొబ్బరి నూనె, కర్పూరాన్ని కలిపి రాయడం వల్ల అది బలమైన యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు కలిగి ఉంటుంది. ఈ రెండింటికి కలయిక వల్ల స్కాల్ఫ్ ఫంగస్, బ్యాక్టీరియా, దురద, అలర్జీలు దూరమవుతాయి.

పేలు..
చాలా మంది పేల సమస్యతో తెగ ఇబ్బంది పడతారు. కర్పూర నూనె ఆ సమస్యకి కూడా చెక్ పెడుతుంది. కర్పూరంలోని యాంటీ పరాసిటిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి పేలను దూరం చేస్తాయి. దీని కోసం రెండు చెంచాల కొబ్బరి నూనె, ఓ చెంచా కర్పూరాన్ని కలిపి పేస్టులా చేసి తలకి పట్టించి రాత్రంతా అలానే ఉంచి క్లీన్ చేసుకోవాలి.

జుట్టు రాలడం దూరం..

చాలా వరకూ చుండ్రు ఎక్కువగా ఉండడం వల్లే జుట్టు రాలుతుంటుంది. అలాంటప్పుడు కొబ్బరినూనెలో కర్పూరాన్ని కలిపి రాయడం వల్ల జుట్టు సమస్యలు దూరమై జుట్టు బలంగా మారత్నుంది.

తెల్ల జుట్టు దూరం..
కర్పూరం, కొబ్బరినూనె జుట్టు పెరుగుదలలో వచ్చే సమస్యల్ని దూరం చేసి పొడవుగా, మందమైన జుట్టుని పొందేందుకు సాయపడుతుంది. ఈ నూనె రాయడం వల్ల జుట్టు తెల్లబడే సమస్యని కూడా దూరమవుతుంది.

జుట్టుకి మెరుపు..



కొంతమంది జుట్టుని చూస్తే నిర్జీవంగా మారి ఇబ్బందిగా కనిపిస్తుంది. ఇలాంటి సమస్య దూరమయ్యేందుకు, జుట్టు మృదువుగా మారేందుకు కర్పూర నూనె బాగా హెల్ప్ అవుతుంది.

ఎలా వాడాలి..
మీకు ఎంత నూనె అవసరమో అది తీసుకుని అందులో ఒకటి లేదా రెండు కర్పూర బిళ్ళలను వేయాలి. మొత్తం కరిగాక దానిని జుట్టుకి అప్లై చేయాలి. దీని వల్ల తల చల్లగా అనిపిస్తుంది. స్కాల్ప్ సున్నితంగా మారతుంది. అలా రాశాక.. 4 గంటలు వీలైతే రాత్రంతా ఉంచండి. ఇలా వారానికి 2 నుంచి 3 సార్లు చేయండి. దీంతో బెస్ట్ బెనిఫిట్స్ మీ సొంతమవుతాయి.

# ఈ మూలికతో రక్తంలో యూరిక్ యాసిడ్స్ తగ్గుతాయట..

ఆయుర్వేదంలో ఎన్నో మూలికలు ఉన్నాయి. వీటిని అనేక సమస్యలకి పరిష్కారంగా పనిచేస్తాయి. వీటిలో ఎక్కువగా తులసి, తిప్పతీగ, అశ్వగంధ గురించే తెలుసు. కానీ, తెలుసుకోవాల్సిన మరో మూలిక కూడా ఉంది. అందులో ఒకటే నేల ఉసిరి.
ఆయుర్వేద నిపుణుల ప్రకారం..

నేల ఉసిరి లివర్, కిడ్నీ సమస్యలకి చక్కని పరిష్కారమని నోయిడా %జు%-260 సెక్టార్ 27లోని కపిల్ త్యాగి ఆయుర్వేద క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కపిల్ త్యాగి చెబుతున్నారు. దీనిని తీసుకోవడం వల్ల మరిన్ని లాభాలు కూడా ఉన్నాయని, జీర్ణక్రియ, ఇమ్యూనిటీ బలంగా మారుతుందని చెబుతున్నారు.
నేల ఉసిరి అంటే..

ఈ నేల ఉసిరి ఇప్పుడు కాదు.. సుమారు 2 వేల సంవత్సారకు ముందే ఆయుర్వేదంలో వాడారని నిపుణులు చెబుతున్నారు. దీనిలోని బయోయాక్టివ్ సమ్మేళనాలు ఆరోగ్యాన్ని కాపాడతాయి. దీని మొక్క చూడ్డానికి సన్నని ఆకులతో కొమ్మలతో నిండి ఉంటుంది. ఇది సుమారు 2 అడుగుల వరకూ పెరుగుతుంది. కేవలం ఈ మొక్క ఆకుల్నే కాదు పువ్వులు, కాండాన్ని కూడా అనేక రకాలుగా ఉపయోగిస్తారు.
కిడ్నీ సమస్యలు దూరం..

ఈ ఆయుర్వేద మూలికని తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లోని రాళ్ళు తగ్గిపోతాయి. ఇందులోని ప్రత్యేక గుణాలు రాళ్ళని బ్రేక్ చేస్తాయి. అందుకే, దీనిని 'స్టోన్ బ్రేకర్' అంటారు. ఈ మూలికలోని ఆల్కలీన్ కిడ్నీలోని రాళ్ళని తగ్గిస్తుంది. మూత్ర విసర్జనని పెంచుతుంది. ఇతర మందుల కంటే దీనిని తీసుకోవడం వల్ల మందులా పని చేస్తుంది.
పిత్తాశయ రాళ్ళు కూడా..

దీనిని తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లోని రాళ్ళు మాత్రమే కాదు. పిత్తాశయ రాళ్ళు కూడా దూరమవుతాయి. ఇందులోని ఆల్కలీన్ గుణాలే దీనికి కారణం. దీనిని ఈ సమస్యలకి పరిష్కారంగా కొన్ని రోజులుగా వాడుతున్నారు.
%గాశ్రీంశీ =ఝం% : వీటిని తింటే గ్యాస్, మలబద్ధకం దూరమవుతాయి..
అల్సర్స్..
అల్సర్స్..

నేల ఉసిరి తీసుకోవడం వల్ల కడుపులోని అల్సర్స్ దూరమవుతాయి. కడుపులోని బ్యాక్టీరియాని దూరం చేసేందుకు ఇవి బాగా పనిచేస్తాయి. కడుపులోని సమస్యల్ని దూరం చేసేందుకు ఈ మూలిక బాగా పనిచేస్తుంది.

బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్..



యాంటీ ఆక్సిడెంట్స్ గుణాలు పుష్కలంగ ఉన్న నేల ఉసిరిని తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల డయాబెటిక్ పేషెంట్స్‌కి మంచిదని చెబుతున్నారు నిపుణులు. అయితే, దీనిని మీరు డాక్టర్ సలహాతోనే తీసుకోవాలని గుర్తుపెట్టుకోండి.
యూరిక్ యాసిడ్స్..

రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు గౌట్ సమస్య వస్తుంది. అలాంటి సమస్యని ఈ మూలిక దూరం చేస్తుంది. దీనిలో యాంటీ గౌట్ లక్షణాలు ఉంటాయి. వీటితో పాటు దీనిని రెగ్యులర్‌గా తీసుకుంటే ఆర్థరైటిస్ లక్షణాలు కూడా తగ్గుతాయి.
లివర్‌కి మంచిది..

లివర్ ఆరోగ్యాన్ని కాపాడడంలో నేల ఉసిరి ఆయుర్వేద టానిక్ అని చెప్పొచ్చు. దీనిని లివర్ ఆరోగ్యాన్ని కాపాడి, పిత్తాశయ పనితీరుని మెరుగుపరుస్తుంది.
ఇతర లాభాలు..

దీనిని తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థని మెరుగుపరిచి బలంగా తయారవుతుంది. ఇమ్యూనిటీ పెరుగుతుంది. స్కిన్ ప్రాబ్లమ్స్ దూరమై, కఫ, పిత్త దోషాలని బ్యాలెన్స్ చేస్తుంది.
ఎలా వాడాలి..

ఈ మూలికను పొడి, రసం, పేస్ట్ రూపంలో ఎలా అయినా తీసుకోవచ్చు. అయితే, డాక్టర్, ఆయుర్వేద నిపుణుల సలహాతోనే తీసుకోవాలి. వారు మిమ్మల్ని పరీక్షించి ఎంత తీసుకోవాలి.. ఎలా తీసుకోవాలో చెబుతారు. అప్పుడే మీ సమస్యలన్నీ దూరమవుతాయి.

AP 4PG 08 03 2025 SATURDAY qxp_Layout 1 08-03-2025 05:53 AM Page 4



## అప్పుడు కొడుకు.. ఇపుడు నాన్నతో.. పూజా హెగ్డే రొమాన్స్



గత కొన్నేళ్ల క్రితం తెలుగు సినిమా దగ్గర పరిచయమైన యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్స్ లో నటి పూజా హెగ్డే కూడా ఒక ఆమె అయితే పూజా హెగ్డే పరిచయమైన మొదటి రెండు మూడు సినిమాలు తోనే మంచి ఫ్యామిలీ తెచ్చుకున్న సంగతి అందరికీ తెలిసిందే. కాగా అక్కడ నుంచి స్టార్ హీరోయిన్గా మారడానికి కూడా ఎంతో సమయాన్ని పూజా హెగ్డే తీసుకోలేదు.

ఎలా ఒక్క తెలుగులోనే కాకుండా తమిళ్ హిందీ సినిమాల్లో కూడా పూజ హెగ్డే అద్భుతంగా రాణించింది కానీ కొన్ని నెలల తర్వాత పూజ హెగ్డే డబుల్ ఫాల్ స్టార్ట్ అవడం జరిగింది. ఇలా కెరీర్ గ్రాఫ్ పడిపోతున్న సమయంలో తనకి చాలా అవకాశాలు వచ్చినవి కూడా వెనక్కి వెళ్ళిపోయాయి పైగా ఆల్రెడీ చేసిన సినిమాలు కూడా ఒకదాని తర్వాత ఒకటి ఫ్లాప్ అవడంతో పూజ హెగ్డే పై గోల్డెన్ లోకి ట్యాగ్ నుంచి ఐరన్ లెగ్ అనే ట్యాగ్ రావడానికి ఎక్కువ సమయం పట్టలేదు.

అయితే పూజా హెగ్డే హీరోయిన్ గా మాత్రమే పలు సినిమాలు చేస్తుండటమే కాకుండా తనకి కలిసొచ్చిన ఐటెం సాంగ్స్ కూడా తాను చేసింది. కాగా సినిమాల్లో కొన్ని ఇంట్రెస్టింగ్ పరిస్థితులే కనిపిస్తాయి. మెయిన్ గా కొందరు హీరోయిన్స్ రెండు తరాల నటులతో కూడా నటిస్తారు. మరి ఇలా తెలుగులో చాలా మంది హీరోయిన్ ఒకపక్క యంగ్ హీరోస్ అలాగే వారి తండ్రులతో కూడాస్ సినిమాల్లో రొమాన్స్ చేసినవారు లేకపోలేరు.

ఒకప్పుడు ఇవి కొంచెం ఎబ్బెట్టుగా అనిపించేవి కానీ ఇపుడు మాత్రం ఇలాంటివి ఏవి లేవు. కాగా ఇపుడు ఇలానే పూజా హెగ్డే ఒకప్పుడు కొడుకులు ఇపుడు వాళ్ళ నాన్నతో రొమాన్స్ చేసేందుకు సిద్ధం అయ్యినట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. కాగా ఇపుడు పూజా హెగ్డే అక్కినేని హీరోస్ లో తన ఎంట్రీ ఇవ్వడమే అక్కినేని నాగ చైతన్యతో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఈ సినిమా తర్వాత అఖిల్ తో కూడా మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ అనే సినిమా చేసి అందులోని ఇద్దరితో రొమాన్స్ చేసింది. ఇక ఇపుడు ఫైనల్ గా వీరి నాన్న అక్కినేని నాగార్జునతో ఆమె రొమాన్స్ చేయనున్నట్టుగా ఇపుడు రూమర్స్ వినిపిస్తున్నాయి. రీసెంట్ గానే తమిళ భారీ చిత్రం కూలీ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో ఆమె ఉన్నట్టుగా స్పెషల్ అనౌన్సమెంట్ ని అందించారు.

అయితే ఇందులో ఈమె రజినీతో రొమాన్స్ చేస్తారు అని అనుకున్నారు కానీ ఇది రజినీకాంత్ తో కాదు కింగ్ నాగార్జున సరసన ఆమె కనిపిస్తుంది అని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇలా పూజా హెగ్డే అటు కొడుకులు నాగ చైతన్య, అఖిల్ తో పాటుగా ఇపుడు వాళ్ళ నాన్న నాగార్జునతో కూడా రొమాన్స్ చేయనుంది అని చెప్పాలి. కాగా లాస్ట్ టైం అయితే మెగా కుటుంబంపు హీరోస్ లో రామ్ చరణ్, అల్లు అర్జున్ తో నటించిన యంగ్ హీరోయిన్స్ కాజల్ అగర్వాల్, తమన్నాలు మెగాస్టార్ చిరంజీవి సరసన నటించారు. ఇపుడు మళ్ళీ పూజా హెగ్డే నుంచి ఈ ఫీట్ కనిపిస్తుంది.

## సినిమా

## చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..


ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

## యువ హీరోయిన్ బంగారం స్మగ్లింగ్.. ఎయిర్‌పోర్టులో అరెస్ట్ చేసిన పోలీసులు





సినీ ఇండస్ట్రీలో యంగ్ బ్యూటీలు తమ కెరీర్ ను ఎలా చక్కదిద్దుకోవాలని ఆలోచిస్తున్న సంగతి తెలిసిందే. అసలే ఇండస్ట్రీలో హిట్ పడకపోతే హీరోయిన్ల పరిస్థితి ఎలా ఉంటుందో తెలిసిందే. దాని కోసం హీరోయిన్లు ఎంతో క్రమశిక్షణగా, ఫుల్ ఫోకస్ తో అవకాశాల కోసం ఎదురుచూస్తుంటారు. ఎంత సమయం పడినా పక్కదార్లు మాత్రం తొక్కబోరు. కానీ తాజాగా మాత్రం ఓ హీరోయిన్ ఓవైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు అక్రమ రావాణాకు పాల్పడింది. గుర్తించిన పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని ఆమెపై సాక్ష్యాధారాలతో కేసు కూడా నమోదు చేశారు. ఇప్పుడామె వార్త ఫిల్మ్ ఇండస్ట్రీలో సంచనలంగా మారింది.

కన్నడ నటి రన్యా రావు తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం లేదు. కానీ కన్నడిగులకు మాత్రం ఈ ముద్దుగుమ్మ సుపరిచతమే. కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ సరసన 'మానిక్య' అనే చిత్రంలో నటించింది. ఈ మూవీ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన 'మిర్చి'కి రీమేక్ గా తెరకెక్కింది. కన్నడలోనూ సూపర్ హిట్ చిత్రంగా నిలిచింది. అలాగే రన్యా రావుకు కూడా నటిగా మంచి గుర్తింపు దక్కింది. ఆ తర్వాత 'వాగ్', 'పటాకి' వంటి చాత్రల్లో మెరిసింది. ప్రస్తుతం కొన్నాళ్లుగా ఇండస్ట్రీకి మాత్రం దూరంగా ఉంటోందీ ముద్దుగుమ్మ. దాదాపు ఎనిమిదేళ్లుగా ఎలాంటి ఆఫర్లు రావడం లేదు.

సోషల్ మీడియాలో యాక్టివ్ గానే ఉండే రన్యా రావు తాజాగా మాత్రం పోలీసులకు పట్టుబడి షాక్ ఇచ్చింది. ఏకంగా దొంగ రవాణా చేస్తూ ఎయిర్ పోర్ట్ లో పబ్లిక్ గా పోలీసుల చేతికి చిక్కింది. తాజాగా ఆమెపై కేసు నమోదైంది. ఆ వివరాల్లోకి వెళ్తే.. కన్నడ నటి రన్యా రావును బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేశారు. 14.2 కిలోల గోల్డ్ ను దుబాయ్ నుంచి అక్రమ రవాణా చేసిందన్న ఆరోపణ మేరకు పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా ఆమెను నిందను కన్ఫమ్ చేశారు. దాని విలువ రూ.12.56 కోట్ల పైగా ఉంటుందని పోలీసు అధికారులు చెబుతున్నారు. ఇక రన్యా రావు ఐపీఎస్ ఆఫీసర్ రామచంద్ర రావు స్టెప్ డాటర్ కావడం గమనార్హం.

దుబాయ్ ఎమిరేట్స్ నుంచి దొంగ రవాణాకు పాల్పడిన ఆమెను సోమవారం రాత్రే అదుపులోకి తీసుకున్నామని పోలీసు అధికారులు తెలుపుతున్నారు. కోర్టులో హాజరు పర్చగా.. ఆమెకు 14 రోజుల జ్యుడిషీయల్ కస్టడీకి అనుమతించిందని తెలిపారు. ఆమె తరుచూ ఇంటర్నేషనల్ ట్రిప్స్ కు వెళ్తుండట ఎయిర్ పోర్టు సర్వేలైన్స్ లో రికార్డు అవుతూనే ఉందని, పోలీసులు గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. కేవలం 15 రోజుల్లోనే ఆమె నాలుగు సార్లు దుబాయ్ కి వెళ్లడంతో ఏదో చట్టవ్యతిరేక కార్యకాలాపాలకు పాల్పడుతున్నదని ఆమెపై అనుమానం వ్యక్తమైందన్నారు.

ఆమె టాప్ జాకెట్ లో, దుస్తుల్లో గోల్డ్ బార్స్ ను దాచి ఉంచిందని, పోలీసులు వాటిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఆమెపై 1962 యాక్ట్ కింద కస్టమ్స్ అధికారులు కేసు నమోదు చేశారు. 14 రోజుల జ్యూడీషియల్ కస్టడీ తర్వాత రన్యా రావుపై మరిన్ని చర్యలు తీసుకోనున్నారు. ముమ్ముందు మరిన్ని విషయాలను వెల్లడించనున్నారు.

## ఛావా ఫస్ట్ రివ్యూ.. రష్మిక మందన్న ఫెర్ఫార్మెన్స్ ఎలా ఉందంటే?

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, మోస్ట్ టాలెంటెడ్ హీరో వికీ కౌశల్ జంటగా రూపొందిన చిత్రం ఛావా. మరాఠా కింగ్ చత్రపతి సంభాజీ మహారాజ్ జీవితంలో జరిగిన కీలక సంఘటనల ఆధారంగా రూపొంది ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్నది. ఈ క్రమంలో ఈ సినిమాపై ప్రముఖ క్రిటిక్ తనదైన శైలిలో రివ్యూ అందించారు. ఈ సినిమాపై సినీ విమర్శకుడు విశ్లేషణ ఏందనే వివరాల్లోకి వెళితే..

ఛావా సినిమా విషయానికి వస్తే.. శివాజీ సాంత్ రచించిన మరాఠీ నవల ఛావా ఆధారంగా తెరకెక్కింది. ఈ సినిమాను దినేష్ విజన్ నిర్మాణ సారథ్యంలో మడోక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో ఛత్రపతి సంభాజీ మహారాజ్‌గా వికీ కౌశల్, మహరాణి యేసుభాయ్‌గా రష్మిక మందన్న, ఔరంగజేబ్‌గా అక్షయ్ కుమార్,అశుతోష్ రాణా, దివ్య దత్తా, దయాన పెంటీ తదితరులు నటిస్తున్నారు.

చారిత్రాత్మక నేపథ్యంగా రూపొందిన ఛావా సినిమాను అత్యంత భారీగా నిర్మించారు. భారీ సెట్స్, పురాతన కాలం క్యాస్ట్యూమ్స్‌ను డిజైన్ చేశారు. అలాగే టాప్ యాక్టర్లు, టెక్నీషియన్స్ పనిచేశారు. అలాగే దేశవ్యాప్తంగా ఈ సినిమాను క్రేజీగా ప్రమోట్ చేశారు. దాంతో ఈ సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయింది. ఈ సినిమాను సుమారుగా 130 కోట్ల రూపాయలతో నిర్మించినట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

ఛావా చిత్రాన్ని దుబాయ్‌కు చెందిన క్రిటిక్ ఉమేర్ సంధూ సెన్సార్ ప్రీమియర్‌ను చూసి తన రివ్యూను అందించారు. రష్మిక నటించిన ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు అని షాకింగ్ కామెంట్ చేశాడు. ఈ మూవీ చాలా లౌడ్‌గా, ఇరిటేటింగ్‌గా ఉంది అని కామెంట్ చేశాడు. ఇంకా ఈ సినిమా అంతగా ఆకట్టుకొనేలా ఉండదనే విధంగా ట్వీట్లు చేస్తున్నాడు.

ఛావా సినిమాలో వికీ కౌశల్ పెర్ఫార్మెన్స్ డిజాస్టర్. రాజుల వేషంతో బాగా కనిపించడం లేదు. రష్మిక మందన్న ఈ సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్. హిస్టారికల్ స్క్రిప్టులో బూతులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. చరిత్రను వక్రీకరించి సినిమాను రూపొందించారు. ఓవరాల్‌గా ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు. వీఎఫ్ఎక్స్ వర్క్ నాసిరకంగా ఉంది అంటూ ఉమేర్ సంధూ తనదైన శైలిలో తన రివ్యూను పోస్టు చేశారు.

అయితే ఉమేర్ సంధూ ఇచ్చే రివ్యూలు అంచనాలకు దూరంగా ఉంటాయి. ఎక్కువగా కొందరిని టార్గెట్ చేసి రివ్యూ ఇస్తారనే వాదన సోషల్ మీడియాలో ఉంది. ఈ క్రమంలో ఛావాపై ఆయన ఇచ్చిన రివ్యూను జాగ్రత్తగా పరిశీలస్తున్నారు. ఈ మూవీ ఎలా ఉంటందనేది సినిమా రిలీజ్ తర్వాతే తెలుస్తుంది. థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ ఉన్న సినిమా అనే ఫీలింగ్‌ను ట్రైలర్లు, ప్రమోషనల్ కాంటెంట్ ద్వారా స్పష్టమైంది.






PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com